# అక్కయ్య



ఆ కొండల మధ్య లోయలాంటి పల్లంలో నిలబడితే సూర్యోదయం అయినాక ఓ గంటన్నర గడిస్తేగాని సూర్యుడు కనిపించడు.

ఆ పల్లంలో ఆ కొండలున్నప్పటినుంచీ నీరుంది. ఆ నీళ్ళు సన్నగా కాలవలు గట్టి చుట్టూ ఉన్న భూముల్ని అవసరాలకి మించి తడుపుతూంది.

అందువల్లే అక్కడ డామ్ వర్కు మొదలయింది.

అక్కడున్న సిరివాడ అనే ఊరు ఈ రెండేళ్ళలోనూ పెద్ద ఊరయి చుట్టూ ఉన్న ఊళ్ళకి పెద్ద సెంటరయి పోయింది.

అక్కడికి కొత్తగా వచ్చిన ఇంజనీర్లకీ, ఆఫీసర్లకీ, కంట్రాక్టర్లకీ, డామ్ తాలూకు ఆఫీసువాళ్ళకీ, వర్కర్లకీ, లేబరుకీ చిన్న చిన్న కాలనీలూ, ఓ క్లబ్బూ, ఓ టూరింగు సినిమా, మంచి హోటళ్ళు, ఫాన్సీ షాపులూ వెలిసినాయి.

ఊరికి ఎడంగా చిన్న మట్టి గుట్ట లాంటి దానిమీద ఓ వీధి కూడా వెలిసింది.

ఆ వీధిలో డబ్బు పారేస్తే పెళ్ళాలిచ్చే ఆనందం దొరుకుతుంది.

ఊళ్ళో టూరింగ్ సినిమా పక్కన 'సూన్నారాయణ స్టోర్సు' ఉంది. సూన్నారాయణకి మొదట్లో వడ్డీ వ్యాపారం ఉండేది. మనిషి నలభైలో పడ్డవాడు. చూట్టానికి ఆరోగ్యంగా, అందంగా కనిపిస్తాడు. అతను చిన్నప్పట్నుంచీ డబ్బు మనిషే. తండ్రి తాలూకు ఆస్తి బాగానే ముట్టినా— నల్లగా, గుండ్రంగా, చింత మొద్దులా ఉన్న పిల్లకన్నా కట్నం అందంగా ఉండటం వల్ల రామలక్ష్మినే పెళ్ళాడాడు.

'పెళ్ళాం ఎలాగుంటే నేమోయ్? ఇంటినిండా, ఒంటినిండా డబ్బుండాలేగాని రంభలాంటోళ్ళను రోజుకొకత్తెని సొంత పెళ్ళాంలాగు వాడుకోలేమా?' అనే రకం.

'ఈ ప్రాంతాల్లో డామ్ పడచ్చు' అనే విషయం తెలిసీ తెలియగానే అక్కడ స్టోర్సు పెట్టాడు.

డామ్‌తో పనిచేసేవాళ్ళకు అనసరంగా మట్టిగుట్ట మీద ఆ వీధి వెలిస్తే, ఆ వీధివాళ్ళ అవసరానికి సూన్నారాయణ ఒర్జెంటుగా ఓ చిన్న కిరాణా కొట్టు కూడా పెట్టేడు.

డామ్ వర్కు మొదలయినకాణ్ణుంచీ ఈ వీధిలో బిజినెస్ బాగా సాగుతూంది.

మొదట్లో — ఆ వీధిలో పాతికా ముప్ఫయి వయసు దాటినవాళ్ళే. ఈ మధ్యనే ఒక రిద్దరు పడుచు వాళ్ళు, ఇరవై లోపున్న వాళ్ళు చేరా రక్కడికి.

అక్కడ డామ్ పని జోరుగా — రాత్రింబగళ్ళూ జరుగుతూంది.

ఇక్కడ వీధిలో జవానికి సంపాదనా పెరుగుతూంది.

సోమరాజు ఈ వీధి కిరాణా కొట్లోకి రాకముందు సూన్నారాయణ స్టోర్సులో అసిస్టెంటుగా ఉండేవాడు. అక్కడ స్టోర్సులో చేరిన దగ్గర్నుంచీ నమ్మకంగా పనిచేసినవాడు గనక ఇక్కడికి పంపాడు సూన్నారాయణ.

ఈ కిరాణా కొట్టు కిప్పుడు సోమరాజే అధిపతిలాంటివాడు. సాయంత్రాలెప్పుడో సూర్నారాయణ వచ్చి వెడుతుంటాడు.

అసిస్టెంటుగా ఉన్నప్పుడు సోమరాజుకి జీతంగా ఇరవై రూపాయలూ, తిండీ బట్టా దొరికేవి. ఇప్పుడు తిండీ బట్టా కాక ముప్పయి రూపాయలు చేరుకుతున్నాయి.

ఈ వీధి కొట్లోకి వచ్చాక సోమరాజు వ్యాపారం మీద పెద్ద ఉత్సాహం చూపలేదు.

కాని ఇప్పుడు — ఈ వీధిలోకి కొత్తగా వచ్చిన రత్నాన్ని చూశాక తన ఉద్యోగాన్ని పువ్వుల్లో పెట్టి చూసుకుంటున్నాడు. వాడి కళ్ళెప్పుడూ ఎదురింట్లో ఉన్న రత్నాన్ని వెదుకుతూ ఉండేవి.

రత్నం వయసు ఇంకా ఇరవై దాటలేదు. తెల్లటి తెలుపు. కొంచెం కోల మొహం. ఎప్పుడూ తెల్లటి చీరలే కడుతుంది. తలంటుకుని జుత్తు ముడివేయకపోతే పిక్కలదాకా జారే నల్లటి తాచులాంటి మెత్తటి జుత్తు. అంత లావూ, సన్నంకాని ఒళ్ళు. నడుం దగ్గర అందమైన వంపు!

రత్నం వేశ్య అని మరిచిపోతే మందిరంలో దేవుడి విగ్రహాన్ని తొలగించి ఆ స్థానాన్నే పూజించే అందం ఆమెది.

డబ్బుకోసం ఒళ్ళు అమ్ముకునే మనిషే అయినా, తనకు నచ్చిన వాడయితేనే తప్ప అందరినీ ఇంట్లోకి రానివ్వదని ఆ ఊళ్ళోనూ, డాన్స్ దగ్గర మనుష్యులకూ తెలుసు!

ఆ వీధిలో రత్నం అందరికన్నా ఎక్కువ ధరలో ఉందనీ తెలుసు!

చాలాసార్లు సోమరాజు రత్నం విలువెంతో తెలుసుకునేందుకు ప్రయత్నించాడు. కాని, ఇంతవరకూ తెలియలేదు.

ఎందువల్లనంటే, తన దగ్గరికొచ్చే వాళ్ళ జేబుల్నిబట్టి—ఆఫీసర్లూ, ఇంజనీర్లయితే అసలు రేటుకన్నా ఎంతో కొంత ఎక్కువ, కంట్రాక్టర్లయితే మరీ ఎక్కువ వసూలు చేసే రకం రత్నం.

రత్నాన్ని చూశాక 'మనిషి ఎంత సంపాదిస్తే అంత మంచిది. డబ్బున్నప్పుడయితే రత్నంలాంటి ఆడమనిషి దొరకటం చాలా సులువు' అని సోమరాజు మొదట్లో అనుకున్నాడు.

అయితే, ఇప్పుడు సోమరాజులో రోజు రోజుకీ రత్నం రేటు ఎంత అన్న విషయం

## ఎమ్. చంద్రశేఖర్

కన్నా రత్నం తన సొంతం అయితే ... అన్న ఆలోచన ఎక్కువయిపోయింది.

•

ఆ రోజు ఉదయం —

క్రితం రాత్రి కురిసిన వర్షం వల్ల ఇంకా మట్టికొండ పైనుంచి సన్నసన్నగా ప్రవహిస్తున్న నీరు — లేత ఎండ వెలుగుకి వెండి తీగలుగా కనిపిస్తోంది.

టైము ఎనిమిది దాటినా ఇంకా ఏ ఇంటి తలుపూ తెరుచుకోలేదు.

ఎత్తువల్ల సైకిలు దిగి మెల్లిగా అటు ఇటూ ఇళ్ళకేసి చూస్తూ కొట్టు దగ్గరికి వచ్చాడు సోమరాజు.

సన్నగా చలిగాలి వీస్తోంది.

ఈమధ్య రత్నం మీద ఆరాధన పెరిగిన దగ్గర్నుంచీ సోమరాజు ఉదయాన్నే కొట్టు తెరుస్తున్నాడు.

సైకిలు స్టాండేసి క్షణంసేపు రత్నం ఇంటికేసి చూశాడు. తరవాత కొట్టు అరుగు మీద కూర్చోబోయి, అరుగు ఇంకా తడిగా ఉండటం వల్ల ఆగిపోయాడు.

ఉన్నట్టుండి పెద్దపెట్టున [illegible] గాలికి వేపచెట్టు మీదినుంచి పడిన నీటి తుప్పరకి ఉలిక్కిపడి చేత్తో తడిసిన తలని తుడుచుకున్నాడు.

ఓ సారి నిట్టూర్చి కొట్టు తలుపు తాళాలు తీస్తూ తీస్తూ ఆగిపోయాడు.

ఇంతలో రత్నం ఇంటి తలుపులు తెరుచుకున్నాయి.

సామాన్యంగా రత్నం పది దాటితేగాని నిద్ర లేవదు.

ఈ రోజు ఎనిమిదికే లేవటం సోమరాజుకి ఆశ్చర్యంగా ఉంది.

సోమరాజు ఆలోచనల్లో ఉండగానే రత్నం త్వరత్వరగా వచ్చింది.

"కొట్లో అమృతాంజనం ఉందా?" అని అడిగింది.

సోమరాజు ఉలిక్కిపడ్డాడు.


"అమృతాంజనమా? ఉంది ... ఉంది ..." అని కంగారుగా గబగబా కొట్టు తలుపులు తీశాడు. ఓ సారి రత్నంకేసి ఓరగా చూశాడు.

రాత్రంతా నిద్రలేని దానిలా కళ్ళు బాగా ఉబ్బి ఉన్నాయి. జుత్తంతా చిందరవందరగా ఉంది. కట్టుకున్న చీర ఎక్కడికక్కడ బాగా నలిగిపోయి ఉంది. తలలో

everest/617r/ACW-tl.

దగ్గులను కొట్టిపడవేయు
ఛాంపియన్

Alembic




గ్లైకోడిన్
వలె దగ్గులను కొట్టిపడవేయగల గృహవైద్యం మరొకటి లేదు. దగ్గులను 4 స్థలాలలో— అనగా మెదడు, గొంతు, రొమ్ము, ఊపిరితిత్తులలో— ఎదుర్కొని శీఘ్రమే ఉపశమనాన్ని యిస్తుంది.

- ఇది త్వరగా పనిచేస్తుంది
- రుచికి మధురం
- మరియు పొదుపు.

గ్లైకోడిన్— లక్షలాది ప్రజలు 40 ఏళ్లుగా నమ్ముకొన్నది.

రాత్రి పెట్టుకున్న మల్లెపూల రెక్కలు కొన్ని అక్కడక్కడా వెంట్రుకల్లో ఇరుక్కుపోయివాయి.

సోమరాజు కళ్ళకి రత్నం — రాత్రంతా నాట్యం చేసి చేసి అలిసిపోయిన అప్సరసలా కనిపించింది.

అతని మనసుకి సన్నటి చీలిక ఏర్పడ్డది.

అతని కళ్ళలోకి కొద్ది కొద్దిగా కన్నీళ్ళొచ్చినాయి.

"కాస్త త్వరగా ఇద్దూ. టీ మరిగి పోతోంది" అంది రత్నం కొంచెం సిగ్గుగా.

సోమరాజు గబుక్కున లోపలికెళ్ళి అమృతాంజనం అందించాడు.

"డబ్బులు తర్వాత ... కాసేపయ్యాక వచ్చి తీసుకో" అంటూ వచ్చినంత త్వరగా ఇంట్లోకి వెళ్ళిపోయింది.

సోమరాజు రెండు నిమిషాలవరకూ తేరుకోలేకపోయాడు.

ఈ వేళ తను రత్నాన్ని రెండవసారి దగ్గరగా చూశాడు. చూడ్డమేకాదు, పైగా అందమూ ఉంటే రత్నం మెరుగా తాక్కింది. తనకు తెలియకుండానే చేయి తగిలింది.

ఈ ఊహ కలగగానే సోమరాజు ఉక్కిరి బిక్కిరయ్యాడు.

ఉన్నట్టుండి తన చేతిని ముద్దెట్టుకున్నాడు.

ఆ నిన్నరాత్రి నిద్ర లేవగానే ఎవరిమొహం చూశాడో గుర్తు లేదు గానీ, తెల తెల వారుతూంటే రత్నం తనని నిద్రలేపినట్టూ కల గనడం మటుకు తెలుసు.

చిన్న సాయంత్రం — వాడెవడో — తెల్లగా దొరబాబల్లే ఉన్నవాడు తన కొట్టుకు వచ్చాడు. గోల్డ్ ఫ్లేక్ పాకెట్టు ఇమ్మన్నాడు.

గోల్డ్ ఫ్లేక్ కొట్లో లేకపోతే పక్కనే నిలుచున్న సూర్యనారాయణ — "సైకిల్ తీసుకుపోయి అప్పల్నాయిడి కొట్లోంచి రెండు పెట్టెలు పట్టుకురా!" అని హుకుం జారీ చేసేడు.

తను సైకిల్ తీసుకు ఉరుక్కెళ్ళి పోయేడు.

సిగరెట్ పెట్టె తెచ్చేసరికి ఆకాశమంతా నల్లగా మబ్బు పట్టి ఉంది. తొందరగా వెళ్ళి వచ్చేడేమో అయోమయంగా ఉంది. కొట్టు దగ్గర సూర్యనారాయణ ఎవడితోటో హస్కేసుకొంటున్నాడు. అక్కడ దొరబాబు లేడు.

ఆయనకోసం చూస్తూంటే, "సిగరెట్టు పెట్టె ఆయన కిచ్చి రారా! డబ్బులిచ్చాడ్లే. అదుగో, ఆయన ఆ రత్నం ఇంట్లో కూచున్నాడు" అన్నాడు సూర్యనారాయణ.

సైకిలు కొట్టుపక్కన స్టాండేసి రత్నం ఇంటి ముందు కెళ్ళి నించున్నాడు. తలుపులు దగ్గర వేసి ఉన్నాయి. కిటికీ రెక్కల్లో ఒకటి మూసుకుని, రెండోది కొంచెం తెరుచుకుని ఉంది. ఆ సందు లోంచి ఎర్రటి లాంతరు దీపపు కాంతి బయటికి పడుతున్నది.

మెల్లగా తలుపు తట్టేడు.

క్షణం తరవాత తలుపు తెరుచుకున్నది.

గుమ్మంలో రత్నం!

ఎర్రంచు తెల్లచీర కట్టుకున్నది. తలలో దోసెడు మల్లెపూల దండ! "ఆయనకి ... ఆయన కి సిగరెట్లు ..." అని నీళ్ళు నమిలేడు.

రత్నం ఓ మెట్టు దిగి సిగరెట్టు పెట్టె అందుకున్నది.

సోమరాజు లోపలికి ఓరగా చూసేడు.

గదిలో అతను — ఆ దొరబాబు టేబిల్ మీదున్న సీసాని వెళ్ళి గ్లాసులోకి వంపుతున్నాడు.

రత్నం గదిలోకి వెళ్ళి తలుపు వేసుకుంది.

ఆ తరవాత సోమరాజుకి మనసంతా ఏదోలా అయిపోయింది.

రాత్రంతా నిద్ర పట్టలేదు.

వర్షం రావటం, తగ్గటం—అన్నీ తెలుసు. ఎప్పుడో తెలతెలవారుతూంటే కునుకు వచ్చింది. అప్పుడే కలగన్నాడు— ఆ దొర స్థానంలో తను ఉన్నట్టూ, తన స్థానంలో ఆ దొరబాబు ఉన్నట్టూ!

• • •

సోమరాజు ఇట్లా నిన్నటి జ్ఞాపకాల్లో ఉండగానే సూర్యనారాయణ వచ్చేడు. వచ్చి రాగానే — "ఒరే, రాజుగా! ఇందాకనగా వచ్చి ఇంకా కొట్టు పర్దనే లేదురా?" అని కసిరేడు.

సోమరాజుకి కోపం వచ్చింది. 'తనొచ్చి పది నిమిషాలయినా కాలేదు. ఇంకా సీతిలో ఎవరూ నిద్ర లేవనైనా లేదు. అప్పుడే ఈయన కెందుకింత తొందర?' అని గొణుక్కున్నాడు లోలోపలే.

తరవాత కొట్టు సర్దుతూ మధ్యలో సూర్యనారాయణకేసి చూసేడు. సూర్యనారాయణ కొట్లో నిలుచుని, డబ్బులూ జాగ్రత్తగా మనసులోనే లెక్కగట్టుకుంటున్నాడు.

సోమరాజు మూలకు నిలబెట్టి ఉన్న చిన్న బెంచీని తీసి బయట వేసేడు.

"నీకో ఉత్తరం వచ్చిందిరా! రాత్రి ఇవ్వటం మరిచిపోయా" అంటూ సూర్యనారాయణ ఓ ఉత్తరాన్ని అందించేడు.

సోమరాజు ఆ ఉత్తరాన్ని అందుకున్నాడు. అది వాడి మేనమామ వ్రాసింది. ఆయన టౌన్లో ఉంటున్నాడు. అక్కడాయనకి ఏదో రైసు మిల్లులో ఉద్యోగం.

సోమరాజు తల్లి పోయినప్పుడు మొదటి సారి వాళ్ళింటికి వచ్చేడు. అప్పుడే తెలిసింది సోమరాజుకి — తనకి ఓ బంధువుకూడా ఉన్నాడని.

సోమరాజు సూర్యనారాయణ సాయంతో చేరేక తన మేనమామకి చాలాసార్లు ఉత్తరాలు రాసేడు — తనకి కూడా టౌన్లో ఏదైనా ఉద్యోగం చూడమనీ, తనూ టౌను కొచ్చేస్తాననీ!

గబగబా ఆ ఉత్తరాన్ని చదువుకున్నాడు.

అందులో త్వరలోనే, అంటే రెండు మూడు వారాల్లో తను పనిచేస్తున్న మిల్లులోనే ఉద్యోగం దొరికేలా ఉందని వ్రాసే డాయన.

ఉద్యోగం విషయం సోమరాజుకి ఆనందంగానే ఉన్నా, మనసులో మరో మూల భయంగా ఉంది.

తను టౌను కెళితే ఇంతకన్నా ఎక్కువే సంపాదించుకోవచ్చు. కాని, తను ఇప్పుడు వెళ్ళడు, వెళ్ళలేడు.

రత్నానికి దూరంగా వెళ్ళలేడు!

రత్నాన్ని రోజూ చూడకుండా ఉండలేడు! !

తను వెళ్ళిపోయి బాగా డబ్బు సంపాదించి తిరిగొచ్చేసరికి రత్నం ఉండదనీ, రత్నం దగ్గరికి వచ్చేవాళ్ళు తన్నుకొచ్చి చంపేస్తారనీ భయపడ్డాడు.

రత్నం అలా అలిసిపోయి ఉండటం ఈ వేళ కాదు తను చూసింది—చాలా చాలా సార్లు చూశాడు.

వెధవలు! డబ్బున్న వెధవలు రత్నాన్ని గబగబా ముసలిదాన్ని చేసేస్తున్నారనీ, ఆ వెధవలే తను లేనప్పుడు రత్నాన్ని చంపేసి గోతిలో పెట్టేస్తారనీ సోమరాజుకి భయం పట్టుకున్నది.


అందుకే సోమరాజు ఇప్పుడు సాధ్యమయినంత ఎక్కువ టైము కొట్లోనే గడుపుతున్నాడు.

"కొట్టు జాగర్త" అని చెప్పి సూర్యనారాయణ వెళ్ళిపోయాడు.

గంట గడిచింది.

సోమరాజు మెల్లిగా లేచి బజ్జీలమ్ముకునే వెంకటిని పిలిచి, "కొట్టు కాస్త కనిపెట్టుకుని ఉండ"మని చెప్పి రత్నం ఇంటికి వెళ్ళి తలుపు తట్టాడు.

తలుపు దావంతట అదే తెరుచుకుంది.



కాస్సేపు అక్కడే గుమ్మంలోనే నిలబడి తరవాత లోపలికి వెళ్ళాడు. రత్నం ఆ గదిలో లేదు.

అటూ ఇటూ చూశాడు.

ఆ గదిలో శృంగారాన్ని ఒలకబోస్తున్న రెండు మూడు కాలెండర్లున్నాయి. ఓ పక్కన మంచముంది. ఓ కుర్చీ, టేబిలూ ఉన్నాయి. [illegible] స్నానానికీ మధ్య ఇంకో తలుపుంది. అక్కడ నేలమీదా, మంచం మీదా నలిగిపోయిన మల్లెపూలూ, అక్కడక్కడా వాసనేస్తున్న తడీ.

నెమ్మదిగా పక్క గదిలోకి వెళ్ళాడు.

అక్కడ నేలమీద రత్నం చలనం లేకుండా పడి ఉంది.

సోమరాజుకి ముచ్చెమటలు పోసినాయి. ఏడుపొచ్చింది.

కెవ్వున కేకేద్దా మనుకున్నాడు. కాని, గొంతు పెగిలి రాలేదు. కిందకు వంగి రత్నాన్ని పరీక్షగా చూశాడు.

తన దీపం ఆరిపోలేదు.

తన కోరిక చెదిరిపోలేదు.

రత్నం ఒంటిమీద చేయి వేశాడు

ఒళ్ళు ఎగిసిన మంటలా పేలిపోతూంది.

రత్నాన్ని చటుక్కున రెండు చేతుల్లోకీ ఎత్తుకుని మంచం మీద పడుకోబెట్టాడు.

రత్నం తలకి రాసుకున్న అమృతాంజనం వాసన సోమరాజుని తినేస్తూంది.

చెదిరిన ఆమె చీరని సరిచేసి పక్కనే కూర్చున్నాడు.

మొహం మీదకు పడిన ఆమె ముంగురులని సరిచేశాడు.

చాలాసేపు ఆమె మొహంలోకి చూస్తూ కూర్చుండిపోయాడు.

సోమరాజుకు కోపంగా ఉంది.

'దొంగముండాకొడుకులు! నే సనుకున్నంతా చేస్తారు. రత్నాన్ని ఎప్పుడో చంపేస్తారు. . . అవును, చంపేస్తారు' అని గొణుక్కున్నాడు.

కాస్సేపయినాక ఏదో గుర్తొచ్చిన వాడిలా లేచి బయటకు వచ్చాడు. కొట్టు అరుగుమీద కూర్చున్న వెంకడితో—

''ఉండు. . . ఇప్పుడే వస్తా''నని సైకిలు తీసుకుని రివ్వున ఉరికేపు వెళ్ళాడు.

* * *

సోమరాజు ''ఇదేనండీ ఇల్లు'' అన్నాడు సైకిలు దిగి.

రిక్షా ఆగింది. అందులోంచి డాక్టరు దిగి సోమరాజుకూడా లోపలికి నడిచాడు.

చలనం లేకుండా పడి ఉన్న రత్నాన్ని రెండు నిమిషాలు పరీక్ష చేసి ఇంజెక్షను ఇస్తూంటే రత్నం నెమ్మదిగా కదిలింది.

''ఇంక చాలండీ—భరించ లేకుండా ఉన్నాను'' అంటూ గొణిగింది.

ఇంజెక్షనిచ్చి, అటూ ఇటూ చూసి, ''మరీ అంతలా తాగేసి పక్కనున్నది ఆడమనిషి అని మరిచిపోతే ఇలాగే ఏడుస్తుంది'' అని విసుగ్గా అన్నాడు డాక్టరు.

సోమరాజుకి డాక్టరేమిటి అన్నాడో అర్థం కాలేదు.

''ఐదు రూపాయలు'' అని తన ఫీజు తీసుకున్నాడు.

''ఫరవాలేదా, డాక్టరుగారూ?'' అనడిగాడు సోమరాజు.

''ఆఁ ఫరవాలేదులే! కాస్త అప్పుడప్పుడూ వేడివేడి పాలు, రొట్టె ఇవ్వండి'' అనేసి బయటికి వెళ్ళిపోయేడు.

బయట రిక్షా కదిలిన చప్పుడు వినిపించినప్పుడు సోమరాజుకి డాక్టరన్న మాట జ్ఞాపకం వచ్చింది.

చాలా సేపు ఆలోచించాడు.

డాక్టరేమిటి అన్నాడో ఇంకా అర్థం కాలేదు.

ఓ సారి రత్నాన్ని చూశాడు. అటూ ఇటూ కదులుతూంది.

ఇప్పుడు రత్నం చావుకి దగ్గరగా లేదని సోమరాజుకి సంతోషం కలిగింది.

కుర్చీని మంచానికి దగ్గరగా లాక్కుని కూర్చున్నాడు. ముందుకి వంగి రత్నం తలమీద చేయి వేసేడు. చూపుడు వేలితో నెమ్మదిగా నుదుటి మీదనుంచి ముక్కు మీదుగా పెదాల వరకూ గీస్తూ ఉండిపోయేడు.

క్షణాలు గడుస్తున్నకొద్దీ రత్నం అతని ఆలోచనల్లో నిండి పోయింది. మనసుకి ఇదివరకన్నా మరీ దగ్గరయి పోయినట్టుగా ఉం దతనికి.

తృప్తిగా కళ్ళు మూసుకున్నాడు.

* * *

రత్నం ఇప్పుడు అటూ ఇటూ నీరసంగా కదులుతూంది.

నెమ్మదిగా లేచి కూర్చోబెట్టేడు.

కళ్ళు తెరిచిన రత్నానికి సోమరాజు పాలగ్లాసుతో కనిపించాడు.

సోమరాజు మెర్రిగా నవ్వాడు.

రత్నం కళ్ళలో వెలిగిన వెలుగు సోమరాజు గుండెలో నాటుకుపోయింది.

పాలు తాగి మళ్ళీ మంచం లోకి వాలిపోయింది.

• • •

''మీ రేమీ అనుకోకపోతే ఓ మాట అడగనా?'' అన్నాడు సోమరాజు.

రత్నం ఏమీ మాట్లాడకుండానే కళ్ళెత్తి సోమరాజుని చూసింది.

''మీకు అమ్మా, నాన్నా. . . లేకపోతే ఇంకెవరయినా పెద్ద దిక్కు లేరా?'' అనడిగేడు.

ఈ సారి కూడా ఏమీ మాట్లాడకుండానే మౌనంగా ఉండిపోయింది.


రేజర్‌వల్ల కలిగే చర్మగాట్లు, సరిగా తెగని రోమ మొదువల్ల అవమానం భరించండి లేక...



# ఎన్ ఫ్రెంచ్ హెయిర్ రిమూవర్ వాడి చర్మాన్ని పట్టులా కోమలంగా ఉంచుకోండి



క్షౌరమా?—అది కేవలం పురుషుల కోసం! క్షౌరం వల్ల చర్మం మీద గంట్లు పడటమే కాకుండా రోమములు దట్టంగా దుబ్బులా తిరిగి పెరుగుతాయి. ఎంత ఘోరం! దానికి బదులు కోమలాంగుల సుకుమారమైన పద్ధతిలో రోమములను క్రీముతో తీసి వేయండి. మృదువైన ఎన్ ఫ్రెంచ్ హెయిర్ రిమూవర్‌ను రాయండి. కొంత సేపు ఆగండి, తరువాత దానిని అనవసరమైన రోమములతో సహా తుడిచి వేయండి. అది చర్మం అడుగున పని చేసి చర్మాన్ని వారాల తరబడి పట్టువలె—నున్నగా ఉంచుతుంది. ఎంత లావణ్యమైన పద్ధతి! మీ లాగానే!! కనుక క్షౌరాన్ని మానండి. ఎన్ ఫ్రెంచ్ హెయిర్ రిమూవర్ వాడండి.




**ఎన్ ఫ్రెంచ్** హెయిర్ రిమూవర్
అనవసరమైన రోమముల నుండి విముక్తికి వాంఛనీయమైన క్రీమ్
— రెండు సైజులలో లభించును 40 గ్రా. & 75 గ్రా.

Licensed user of TM : Geoffrey Manners & Co. Ltd.

136 HR 242 Tel

"ఏమీ లేదు. మీ కెలాగూ ఇంకొన్ని రోజులు విశ్రాంతి అవసరం గదా! అప్పు డెవరయినా ఉంటే పిలిపించవచ్చు గదా అని. . ." సోమరాజు మాట పూర్తి చేయకుండానే రత్నం నిర్లిప్తంగా నవ్వింది.

సోమరాజుకి అర్థం కాలేదు. రత్నం కేసి ప్రశ్నార్థకంగా చూసేడు.

"ఉన్నాడు. నా కున్నది ఒకే ఒక్క ఆప్తుడు. వాడు నా ప్రాణం!" అంది.

"ఎవరు? దగ్గర్లో ఉంటే పిలిపిస్తాను!" అన్నాడు సోమరాజు.

"వద్దు. వా డిక్కడికి రాకూడదు!" అంది వెంటనే రత్నం.

సోమరాజు తెల్లబోయాడు. "ఏం? ఎందుకని?" అనడిగేడు ఆశ్చర్యంగా.

"నేను ఏం పోగొట్టుకుని, ఏ పని చేస్తూ తనని పోషిస్తున్నానో అతనికి, నా తమ్ముడికి తెలియదు. తెలిస్తే ఇన్నాళ్ళ నా శ్రమా, కోరికా వీటిపాలయి పోవూ?" అని ప్రశ్నించింది.

సోమరాజు నివ్వెరపోయేడు.

"అవును, సోమరాజూ! ఇన్నాళ్ళూ కష్టపడి నా వృత్తిని రహస్యంగా ఉంచి వాణ్ణింతవరకూ— మెట్రిక్‌వరకూ చదివించాను. వాడికి నా గురించి నిజం తెలిస్తే వాడి బంగారు బ్రతుకు మంటలో కలుస్తుంది. ఇంకెంత కాలం? ఇంకొక్క మూడేళ్ళు. . . ఈ బి. ఎ. పూర్తయితే . . . నేను చచ్చిపోయినా నా కింక బాధ లేదు" అంది.

అప్పటికే ఆమె కళ్ళలో నీళ్ళు నిండాయి.

సోమరాజుకి మెదడంతా చీకటయి పోయింది.

ఇంకేమీ వినపడ లేదు.

"పోనీండి. ఇప్పటికే అలిసిపోయారు. ఇంక నిద్రపొండి" అని రత్నంతో అనేసి మెల్లిగా బయటికి నడిచేడు సోమరాజు.

* * *

పడుకున్నాడన్న మాటే గాని, సోమరాజుకి ఇంకా నిద్ర పట్టలేదు.

పక్కకు తిరిగి బోర్లా పడుకున్నాడు.


ఆకాశంలో చంద్రుడు లేడు. చుక్కలు మటుకు అక్కడక్కడా ఒకటీ రెండూ మెరుస్తున్నాయి.

అతని కళ్ళలో రత్నం ఉంది.

అతని ఆలోచనల్లో తన అక్కయ్య సుభద్ర ఉంది.

ఆ రోజు—

తను అప్పుడే స్కూలునుంచి వచ్చాడు. వసారాలో చూరుకింద అమ్మ ఒక్కతీ కూర్చుని ఏడుస్తూంది.



అమ్మ ఎందు కేడుస్తూందో తనకి అర్థం కాలేదు.

గదిలోకి వెళ్ళేడు. అక్కడ మంచంలో అక్కయ్య—సుభద్రక్కయ్య నిర్మలంగా కళ్ళు మూసుకుని పడుకుని ఉంది.

"అక్కా!" అని పిలిచేడు సోమరాజు.

"ఊఁ" అని కళ్ళు తెరిచి తమ్ముణ్ణి, సోమరాజుని చూసింది.

"ను వ్వెప్పుడు వచ్చా వక్కా? అమ్మ ఎందు కేడుస్తోంది?" అనడిగేడు.

సుభద్ర వెంటనే జవాబివ్వలేదు. మౌనంగా ఉండిపోయింది. క్షణం తరవాత "రాజా! నీ పరీక్ష లయిపోయినాయి. ఇంత కాలం నాన్న పోయిన దగ్గరనుంచీ నిన్ను ఎలా చదివించానో నీకు తెలియదు . . ." అంది.

సోమరాజుకి విషయమేమిటో ఏమీ అర్థం కాలేదు.

సుభద్ర మళ్ళీ మాట్లాడబోయి, అడ్డొచ్చిన దగ్గుతో ఉక్కిరి బిక్కిరయి భళ్ళున వాంతి చేసుకుంది.

సుభద్ర నోట్లోంచి పడ్డ రక్తాన్ని చూసి సోమరాజుకి ముచ్చెమటలు పట్టేయి. భయంతో వణికేడు. ఏం చేయాలో అర్థం కాలేదు. బొమ్మలా నిలబడిపోయేడు.

"తమ్ముడూ! నిన్నూ, అమ్మనీ పోషించేందుకు నే నిప్పుడు మగవాళ్ళకి కావలసిన ఆడదాన్ని కాదురా, తమ్ముడూ . . . వచ్చిన ఈ రోగాన్నీ, ఆకర్షణలు తగ్గిపోయిన నా శరీరాన్నీ ఇప్పు డెవరూ కొనుక్కోలేర్రా, తమ్ముడూ. నేను చచ్చి పోయేలోపున నిన్ను ప్రయోజకుణ్ణి చేద్దామనుకున్నాను. కాని, నన్నుక్షమించరా, తమ్ముడూ, నీ అక్క. . . నీ అక్క. . ." అంటూ మళ్ళీ రక్తం కక్కుకుంది సుభద్ర.

సోమరాజుకి ఒళ్ళంతా చెమట పట్టేసింది. కళ్ళలో నీళ్ళు గిర్రున తిరిగినాయి. చేతిలోంచి పుస్తకాలు ఎప్పుడో నేల మీదకు జారిపోయినాయి.

"తమ్ముడూ! ఇంత కాలం నేను కులటననే విషయం నీకు తెలియకుండా ఉంచాను. రే పెవరయినా, 'నువ్వు ఓ కులట తమ్ముడివి' అన్నా బాధ పడకు, తమ్ముడూ! నన్ను క్షమించు. . . నన్ను క్షమించు. . ." అంది.

సోమరాజు ఇంక అక్కడ నిలవలేక పోయేడు.

గబుక్కున బయటకు పరుగెత్తేడు.

సుభద్ర—"తమ్ముడూ... తమ్ముడూ . . . ఒరే, రాజా. . .!" అని పిలుస్తూనే ఉంది.

సోమరాజూ, తల్లీ గదిలోకి వెళ్ళే టప్పటికే సుభద్ర చచ్చిపోయింది.

*

రత్నం కోలుకునేటప్పటికి నాలుగు రోజులు పట్టింది.

ఈ నాలుగు రోజులూ సోమరాజు రత్నాన్ని కంటికి రెప్పలా కాపాడుకున్నాడు.

ఆ సాయంత్రం— కొట్టు మూసేక సోమరాజు తిన్నగా యజమాని సూన్నారాయణ ఇంటికి వెళ్ళేడు.

సూన్నారాయణ బయటకు వస్తూనే, "ఏమిటి సంగతి" అనడిగేడు.

అతని నోట్లోంచి గుప్పున సారాకంపు కొడుతూంది.

"ఏం లేదు. రేపట్నుంచి నేను పనిలోకి రాలేను" అంటూ కొట్టు తాళాలు సూన్నారాయణకి అందించేడు.

"ఏం? ఎందుకనీ?" తెల్లబోయి, ఆ తరవాత కోపంగా అడిగేడు.

"రాలేనండి! రేపు టౌను కెళ్ళి పోతున్నా. అక్కడే మా మామ దగ్గర ఏదో పని చూసుకుంటా" అని అంటూనే సూన్నారాయణ మాట్లాడే లోపునే ముందుకి చీకట్లోకి వెళ్ళిపోయేడు సోమరాజు.

అక్కణ్ణుంచి చాలా దూరం నడిచి డామ్ దగ్గరికి చేరుకున్నాడు.

అక్కడక్కడ కరెంటు దీపాలవెలుగులో కొంతమంది పని చేస్తున్నా, చుట్టూ ప్రశాంతంగా ఉంది. నదిలో నీళ్ళు ఎక్కువ లేవు. ఒడ్డున ఇసకలో వెల్లకిలా పడుకున్నాడు. ఆకాశం కేసి కాస్సేపు చూసి తరవాత కళ్ళు మూసు కున్నాడు.

మూసుకున్న అతని కళ్ళకి రత్నం కనిపించింది.

'లేదు, రత్నం! నీ మీద అసహ్యంతో కాదు, నేను వెళ్ళిపోతున్నది. నీ మీద ప్రేమతోనే వెళ్ళిపోతున్నాను. తమ్ముడి భవిష్యత్తు కోసం నీలాంటి అక్కయ్య ఏం చేస్తుందో నాకు తెలుసు. నేను నిన్ను పెళ్ళి చేసుకుంటానంటే నీలాంటివా ళ్ళెవరయినా ఒప్పుకుంటారు. కాని. . . తమ్ముడున్న నువ్వు ఒప్పుకోవు. నీ సుఖం కోసం తమ్ముణ్ణి బలి చెయ్యవు. నీ తమ్ముడి కోసం నిన్ను నువ్వు సంతోషంగా బలి ఇచ్చుకుంటావు.

'నేను నిన్ను పెళ్ళి చేసుకుని నీ తమ్ముణ్ణి చదివించలేను. నే నెంత సంపాదించగలనో నాకు తెలుసు. నిన్ను చేసుకుని నీ తమ్ముడి భవిష్యత్తు పాడు చెయ్యలేను. నాకు తెలుసు—నీకు నీ పెళ్ళి కన్నా నీ తమ్ముడి భవిష్యత్తూ, బ్రతుకూ ముఖ్యమని!

'అందుకే నీ నుంచి పారిపోతున్నాను, రత్నం! ఎందుకో తెలుసా? నేను నిన్ను ప్రేమించాను, రత్నం, ప్రేమించాను!' అని అనుకున్నాడు.

* * *

మరునాడు పొద్దున్న — రత్నం వీథిలోకి వచ్చింది.

ఎదురుగా కొట్లో సూన్నారాయణా, మరో కొత్త కుర్రాడూ నిలుచుని ఉన్నారు.

రత్నం కాస్సేపు అక్కడే నిలబడి తరవాత ఇంట్లోకి వెళ్ళింది.

దుమ్ము పట్టిన గది ఊడ్చింది. గదంతా సర్ది మంచం మీద పరుపు తిరగేసి దుప్పటి మార్చింది. గాలికి ఊడి కింద పడ్డ కాలెండర్నని మంచానికి కెదురుగా గోడకు తగిలించింది.

తరవాత — గదిలో అటూ ఇటూ పచార్లు చేసి, మళ్ళీ వీథిలోకి వచ్చి కొట్టు కేసి చూసింది.

కొట్లో సూన్నారాయణ లేడు.

కొత్త కుర్రాడు కూర్చుని ఉన్నాడు.

రత్నం వెనక్కి తిరిగి గదిలోకి వెళ్ళి మంచంమీద వాలింది. ★